ప్రజాశక్తి

శుక్రవారం 4 ఏప్రిల్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





విజయవాడ, గుడివాడల్లో వివిధ సంఘాల ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న పెన్షనర్లు

పెన్షన్ చట్ట సవరణపై నిరసన వెల్లువ

- బిల్లును ఉపసంహరించుకోవాలని ధర్నాల్లో బిఎస్‌ఎన్‌ఎస్ పెన్షనర్ల సంఘాల నేతలు డిమాండ్
- ఎండను సైతం లెక్క చేయకుండా ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : లక్షలాది మంది పెన్షనర్లకు నష్టం చేకూర్చే ప్రమాదకరమైన పెన్షన్ చట్టాన్ని సవరిస్తూ పార్లమెంట్లో పెట్టిన సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆలిండియా బిఎస్‌ఎన్‌ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఎస్‌ఎన్‌ఎల్ విశ్రాంత ఉద్యోగులు, అధికారుల సంఘాల ప్రతినిధులు గురువారం విజయవాడ బందరు రోడ్డు గాంధీ కాలనీలోని బిఎస్‌ఎన్‌ఎల్ పెన్షన్ పరిష్కార కార్యాలయం ఎదుట, గుడివాడలోని బిఎస్‌ఎన్‌ఎల్ ఎక్స్ఛేంజి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వందలాది మంది పాల్గొని నిరసన తెలిపారు. విజయవాడలో ఆలిండియా బిఎస్‌ఎన్‌ఎల్ టెలికం పెన్షనర్స్ అసోసియేషన్, ఆలిండియా బిఎస్‌ఎన్‌ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సంచార నిగం పెన్షనర్స్ అసోసియేషన్, ఆలిండియా రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎఐబిడిపిఎ, ఎఐబిఎస్‌ఎన్‌ఎల్‌పిడబ్ల్యుఎ, ఎస్‌ఎన్‌పిడబ్ల్యుఎ, ఎఐఆర్‌బిఎస్‌ఎన్‌ఎల్‌ఇడబ్ల్యుఎ) సంయుక్త ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ పెన్షనర్స్ (ఎన్‌సిసిపి) పిలుపు మేరకు జరిగిన ఈ ధర్నాలో ఉమ్మడి కష్ణాజిల్లా సర్కిల్ పరిధిలో ఉన్న పెన్షనర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ తారా చంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఐబిఎస్‌ఎన్‌ఎల్ పిడబ్ల్యుఎ ప్రధాన కార్యదర్శి వి.వరప్రసాద్, సర్కిల్ కార్యదర్శి ఎన్.రామారావు, ఎఐబిడిపిఎ అఖిలభారత ఉపాధ్యక్షులు పి.అశోక్‌బాబు, ఎఐఆర్‌బిఎస్‌ఎన్‌ఎల్‌ఇడబ్ల్యుఎ ఎపి సర్కిల్ కార్యదర్శి ఎ.కోటేశ్వరరావు, ఎస్‌ఎన్‌పిడబ్ల్యుఎ సర్కిల్ సహాయ కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగ విరమణ చేసిన వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని, పాత వాటిలో ఎలాంటి మార్పు లేదని

(మిగతా 2లో)

పర్యాటక ప్రాంతంగా మంగినపూడి బీచ్

- మంత్రి కొల్లు రవీంద్ర
- మేలో బీచ్ ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : మంగినపూడి బీచ్‌ను అత్యద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆయన గురువారం రాత్రి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీలతో కలిసి మంగినపూడి బీచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంగినపూడి బీచ్ అభివద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు, భీమవరం, రేపల్లె, గుంటూరు తదితర ప్రాంతాలకు మంగినపూడి బీచ్ దగ్గరగా ఉందన్నారు. ఈ బీచ్ సురక్షితమైనదే కాకుండా ఇక్కడ 200 ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందన్నారు. అందులో ఇప్పటికే 150 ఎకరాల భూమిని గుర్తించామన్నారు. మిగిలిన 50 ఎకరాల భూమిని కూడా గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈబీచ్ ప్రజలకు ముఖ్యంగా పిల్లలకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. వాటర్ స్పోర్ట్స్ కూడా ఇక్క.డ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిపిపి

(మిగతా 2లో)

బీచ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి కొల్లు, అజయ్‌జైన్, కలెక్టర్ బాలాజీ



అకాల వర్షం

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో గురువారం సాయంత్రం పలుచోట్ల అకాల వర్షం కురిసింది. విజయవాడలో తేలికపాటి వర్షం కురవగా, గన్నవరం ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. గన్నవరంలో డ్రైనేజీల నుండి రోడ్లపైకి వచ్చాయి. పల్లపు ప్రాంతాలు మునిగాయి. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద జాతీయ రహదారిపై మూడు అడుగుల ఎత్తున నీరు నిలిచిపోయింది. వాహన చోదకులు ఇక్కట్లకు గురయ్యారు. లారీల పక్కనే వెళుతున్న ద్విచక్ర వాహనాదారులపై మురుగునీరు పడింది. ప్రయాణీకులు తడిసి ముద్దయ్యారు. ఇందుకు డ్రైనేజీ పూడిపోవడమే కారణమని స్థానికులు చెప్పారు. కేసరపల్లిలోని ఆర్‌డిఒ, గన్నవరంలోని రెవెన్యూ కార్యాలయాలు, పోలీసుస్టేషన్లోకి నీరు చేరింది.



గన్నవరంలో కురుస్తున్న వర్షం

బుడమేరు మరమ్మతులకు టెండర్లు

మంత్రి నిమ్మల ఆదేశం

డెస్క్ : గత ఏడాది సంభవించిన బుడమేరు వరదల కారణంగా పడిన మూడు గండ్లకు శాశ్వత మరమ్మత్తుల కోసం మంత్రివర్గం ఆమోదించిన రూ.39.05 కోట్లతో త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతి సచివాలయంలో గురువారం ఆయన బుడమేరు ఆధునీకరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత టిడిపి హయాంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కులకు పెంచేలా రూ.464 కోట్లతో

(మిగతా 2లో)

మహిళల భద్రత, రక్షణకు వన్‌స్టాప్ సెంటర్

- ప్రారంభోత్సవంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళల హక్కులకు, భద్రత, రక్షణకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ కొత్త భవనాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ వన్‌స్టాప్ సెంటర్‌లో 11 నుంచి 13

(మిగతా 2లో)



వన్‌స్టాప్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

విజయవాడ - ముంబై విమాన సమయాలను మార్చండి

- కేంద్ర మంత్రికి రామ్మోహన్ నాయుడుకు ఎంపి బాలశౌరి విజ్ఞప్తి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : విజయవాడ నుండి ముంబై వెళ్లే ఎయిర్‌లైన్స్ విమానాల సమయాలు మార్పు చేయాలని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకు మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న విమాన సమయాలు ప్రయాణికులకు, ముఖ్యంగా వాణిజ్య, విద్య, వైద్య అవసరాలతో విజయవాడ నుండి ముంబైకి వెళ్లే ప్రజలకు అనుకూలంగా లేవని, దీంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం సాయంకాలం సమయంలో మాత్రమే విజయవాడ నుండి

(మిగతా 2లో)



ధర్నాలో మాట్లాడుతున్న ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

వార్త 2లో

దళారీ వ్యవస్థను తీసుకొస్తే నిరవధిక సమ్మె

మున్సిపల్ కార్మికుల ధర్నాలో కె.ఉమామహేశ్వరరావు హెచ్చరిక

దళారీ వ్యవస్థ తీసుకొస్తే నిరవధిక సమ్మె

మున్సిపల్ కార్మికుల ధర్నాలో కె.ఉమామహేశ్వరరావు హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : పారిశుధ్యం రంగంలోకి పూర్వం మాదిరి దళారీ వ్యవస్థను తీసుకొచ్చి కార్మికులను కట్టుబానిసలుగా చేయాలనుకుంటే సహించేదిలేదని, నిరవధిక సమ్మెకైనా సిద్ధమని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఆప్కాస్ కంటే మెరుగైన విధానాన్ని తీసుకొచ్చి కార్మికులను పర్మినెంట్ చేయాల్సింది పోయి ప్రైవేటు ఏజెన్సీలను తీసుకురాడాని నిరసిస్తూ, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. పారిశుధ్యం రంగంలోకి ప్రయివేటు ఏజెన్సీలు వద్దు..ఉద్యోగాలు పర్మినెంట్ కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం... ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, సమ్మె కాలపు ఒప్పందాలకు జీఓలివ్వాలని, వర్ధిల్లాలి...మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ అంటూ వందలాది మంది కార్మికులు చేసిన నినాదాలు హోరెత్తాయి. యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు ఎంతో కొంత వెసులుబాటుగా ఉన్న ఆప్కాస్ విధానాన్ని ఉంచాలని, దానిని తీసివేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా పారిశుధ్య నిర్వహణ మొత్తాన్ని టిడిపిలోని దళారులపరం చేయాలనుకుంటే ప్రభుత్వానికి పుట్టగతులుండవని హెచ్చరించారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కౌన్సిల్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హక్కులను, సంక్షేమాన్ని కాలరాస్తున్న తరుణంలో మరో పోరాటానికి మునిసిపల్ కార్మికులు సిద్ధమవుతున్నారని అన్నారు. ఈ పోరాటానికి సిపిఎం అండగా నిలుస్తుందన్నారు. సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి ప్రవీణ్, జలసూత్రం నాగరాజు, టి తిరుపతమ్మ, జె విజయలక్ష్మీ, నల్ల శ్రీను, టి చిన్న, దుర్గా ప్రసాద్, బత్తుల బ్రహ్మం, రామారావు, సేలం దాసు, వి సాంబులు, ఆదిశేషు, స్టీఫెన్‌బాబు, సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యాన చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: సిపిఎం ఆధ్వర్యాన మొగల్రాజపురంలోని భగత్‌సింగ్ కార్యాలయం వద్ద గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి పి.కృష్ణ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యాన వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు, మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు శిక్షణా కేంద్రాలు, బాలబాలికలకు ట్యూషన్ పాయింట్లు, కోలాటం, నత్య శిక్షణా కార్యాక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు చలివేంద్రానికి యెండూరి సుధాకరరావు మజ్జిగ పంపిణీకి సహకరించారు. ప్రతి ఏడాది లంకవలస ధర్మారావు పర్యవేక్షణలో చలివేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు స్టాలిన్, శ్రీనివాసరావు, శేషుకుమారి, సీనియర్ నాయకులు మురహరి, నరసింహారావు, బాబూరావు, పెద్దలు కష్ణారావు, కోటేశ్వరరావు, దాసు, నవీన్ పాల్గొన్నారు.



నేడు సిద్ధార్థ కళాశాల 50వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వర్ణోత్సవాల్లో భాగంగా ఈనెల 4వ తేదీ సాయంత్రం 5 గంటలకు కళాశాల 50వ వార్షికోత్సవం కళాశాల మైదానంలో జరుగుతుంది. ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ కె.గంగాధరరావు, విశిష్ట అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, పత్రికారంగ దిగ్గజ సంస్థ బెన్నెట్ అండ్ కోల్మెన్ కంపెనీ లిమిటెడ్ (టైమ్స్ గ్రూప్) ముఖ్య కార్యనిర్వహణాధికారి శివకుమార్ సుందరం పాల్గొంటారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - చందర్లపాడు

ఈనెల 5న చందర్లపాడు మండలం ముప్పాళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను గురువారం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పరిశీలించారు. బాబు జగజీవన రావు జయంతి వేడుకలను పురస్కరించుకొని ముప్పాళ్లలో నిర్వహించనున్న బహిరంగ సభలో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో సభా వేదిక, హెలీపాడ్ ప్రదేశం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిసిపిలు కె.ఎం. మహేశ్వరరాజు, కష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ట్రైనీ ఐపిఎస్ మనీషా, ఎడిసిపిలు జి.రామ కష్ణ, ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్, నందిగామ ఎసిపి ఎ.బి.జి.తిలక్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

మొదటిపేజీ తరువాయి

పెన్షన్ చట్ట సవరణపై నిరసన వెల్లువ

కేంద్రం కుంటి సాకులు చెబుతోందన్నారు. మార్చి 27న లోక్ సభలో ఆర్థికబిల్లులో భాగంగా ప్రవేశపెట్టి రాజ్యసభలో పాస్ చేయించుకున్నారని విమర్శించారు. రాష్ట్రపతి ఆమోదం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటోందన్నారు. అది చట్టం అయితే దేశవ్యాప్తంగా 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ఉరితాడుగా మారుతుందన్నారు. కోట్లాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, బీమా, బ్యాంకు తదితర అన్నిరంగాల ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా ఉరితాడు అవుతుందన్నారు. ప్రతి పదేళ్లకు జరిగే వేతన సవరణలకు తగ్గట్టుగా పెన్షన్లో కూడా సవరణ చేసే విధానానికి స్వస్తి చెప్పే ఈ బిల్లును ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. 1972 జూన్ నుండి సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్ అమలులోకి వచ్చాయని, అంటే 53 ఏళ్ల వెనుక నుండి దీనిని అమలు చేయడం ద్వారా చరిత్రను అర్థ శతాబ్దం వెనక్కి తిప్పడం దారుణమన్నారు. దేశంలోని సీనియర్ పెన్షనర్లంతా రిటైరైనప్పుడు ఫిక్సయిన పెన్షన్ తప్ప ఎటువంటి మార్పులకు అవకాశం లేక హీనమైన జీవితం గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 70 ఏళ్ల పాటు ఉద్యోగులు, పెన్షనర్లు పోరాడి సాధించుకున్న పెన్షన్ సౌకర్యం... సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనాలు అనేక సందర్భాల్లో తీర్పు ఇచ్చిన పెన్షన్ దయా ధర్మభిక్షం కాదని, ఉద్యోగుల హక్కని చేసిన వ్యాఖ్యానాలను గుర్తుచేశారు. తాము పనిచేసిన కాలంలో భవిష్యత్తు కోసం పొదుపు చేసుకున్న సొమ్ము లాంటిదని వ్యాఖ్యానించిందని అన్నారు. అలాంటి చక్కని తీర్పులను, హక్కులను ఒకే ఒక్క దెబ్బతో కేంద్రం బూడిదలో కలిపేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో గత పదేళ్లుగా పోరాడుతున్న 'పెన్షన్ సవరణ' కేసులు బూడిదలో కలుస్తాయన్నారు. ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారితే ఉద్యోగులు, పెన్షనర్లు, ప్రజలు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, ఎఐబిఎస్ఎన్ఎల్‌పిడబ్ల్యుఎ జిల్లా కార్యదర్శి సి.భాస్కరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పి.ఆనంద బాబు, ఎ.చంద్రశేఖర్, ఎఐబిడిపిఎ కార్యదర్శి ఎల్.రమేష్ బాబు, మాధవరావు, తాజారావు, కె.ఎస్.బోస్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో నిరసన

గుడివాడ : కృష్ణాజిల్లా గుడివాడలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. ఏఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యూఎ గుడివాడ బ్రాంచ్, రాష్ట్ర పెన్షన్ అసోసియేషన్, బ్యాంకర్స్, ఎల్ఐసి, పోస్టల్ యూనియన్ల ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ నాయకులు చింతలూరు సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, సముద్రాల వెంకటేశ్వరరావు, కుమార్ మాట్లాడుతూ నూతన పెన్షన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

బుడమేరు మరమ్మతులకు టెండర్లు

టెండర్లు అప్పగించి 80 శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. అయితే గత వైసిపి ప్రభుత్వం బుడమేరు డైవర్షన్ ఛానల్ విస్తరణకు నిధులున్నా మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయలేదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్లే ఛానల్ విస్తరణ పనులను గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలపై సమగ్ర చర్చ జరిగిందన్నారు. బుడమేరు ఓల్డ్ ఛానెల్‌కు సమాంతరంగా మరో కొత్త ఛానెల్‌ను కూడా 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మానేజ్మెంట్ కింద, కేంద్రం సహకారంతో ముందుకు వెళ్ళేలా ప్రతిపాదనలు తయారు చేశామని చెప్పారు. మున్సిపల్, రెవెన్యూ, డిజాస్టర్ మానేజ్మెంట్ శాఖలను సమన్వయం చేసి ఈ పత్తిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ఉంచుతామని చెప్పారు.

విజయవాడ - ముంబై విమాన సమయాలను మార్చండి

ముంబైకి ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలు నడుపుతున్నారని, ఇవి ఒకే సమయంలో ఉండటం వల్ల ముంబైలో పని ఉన్నవారు తప్పనిసరిగా అక్కడ రాత్రి వేళ ఎక్కువ ఖర్చుతో గడపాల్సి వస్తోందని తెలిపారు. ఈనేపథ్యంలో సమయాల్లో మార్పు చేసి ఉదయం వేళలో విజయవాడ నుండి ముంబైకి విమానాలు నడిపితే కార్యాలయాలు పనిచేసే సమయంలో వెళ్లి పనులు పూర్తిచేసుకొని సాయంత్రానికి తిరిగి విజయవాడ చేరుకోవచ్చని పేర్కొన్నారు. అప్పుడు సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

పర్యాటక ప్రాంతంగా మంగినపూడి బీచ్

పద్ధతిలో స్వదేశీ దర్శన్ పథకం కింద బీచ్‌లో రిసార్టులు, హోటళ్లు, తదితర అభివద్ధి పనులు చేపట్టేందుకు రూ.108 కోట్ల నుండి రూ.150 కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉందన్నారు. ఆ మేరకు సమగ్ర ప్రణాళికతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేశామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2018 జూన్లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించామని, 10 లక్షల మంది వరకు ప్రజలు వచ్చారని గుర్తుచేశారు. హెలికాప్టర్ ప్యారా గ్లైడింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులు ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశామన్నారు. మళ్లీ ఇప్పుడు మే 15వ తేదీ నుంచి బీచ్ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నానున్నారు. కియా కింగ్, బీచ్ కబడ్డీ జాతీయ క్రీడలను కూడా ఈసారి మంగినపూడి బీచ్‌లో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. బీచ్ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 20 శాతం వద్ధి, ఉపాధి అవకాశాలు పర్యాటక రంగంలో లభించే అవకాశం ఉందన్నారు. మత్స్య సంబంధంగాను, బీచ్ల అభివద్ధిపరంగాను పర్యాటక రంగం బాగా అభివృద్ధి జరిగే అవకావం ఉందన్నారు. రాష్ట్రంలో 972 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉందని, 9 బీచ్లను గుర్తించామని, అందులో సూర్యలంక బీచ్ అభివద్ధికి కేంద్రం రూ.100 కోట్లు మంజూరు చేసిందన్నారు. రెండవ బీచ్గా మంగినపూడి బీచ్‌ను అభివద్ధి పరుస్తామని తెలిపారు. వచ్చే శీతాకాలానికి బీచ్‌ను అన్ని విధాల అభివద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ఈబీచ్‌కు మంచి ఆదాయం లభించే సామర్థ్యం ఉందన్నారు. ఈ పర్యటనలో పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు వై.వి.ప్రసన్నలక్ష్మీ, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్డిఓ స్వాతి, ఏపీపీఎఫ్సీఎస్ చీఫ్ కన్సల్టెంట్ కె లక్ష్మీనారాయణ, ఆర్కిటెక్ట్ మధు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ రమణరావు, తహశీల్దారు నాగభూషణం పాల్గొన్నారు.

మహిళల భద్రత, రక్షణకు వన్‌స్టాప్ సెంటర్

మంది వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మోసగించబడిన మహిళలకు న్యాయపరంగా, కుటుంబపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేలా వన్‌స్టాప్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. ఇది 24 గంటలూ బాధిత మహిళలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఒక మహిళగా ఇంట్లో చెప్పుకోలేని విషయాలు ఇక్కడ ఉన్న మహిళా అధికారులకు చెప్పుకోవచ్చన్నారు. మహిళలకు రక్షణతోపాటు వారికి న్యాయం అందేలా చేస్తామని, ఆసుపత్రి, వసతి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. బాధితులు భద్రంగా ఉన్నామని భావించినప్పుడే వారిని తిరిగి వారి గహానికి పంపిస్తామన్నారు. గుంటూరులో శక్తి సదన్ మహిళా వసతి గహాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. మహిళలకు 5,600 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో 960 మంది సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ.సూర్యకుమారి, డైరెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ దాసరి శ్రీలక్ష్మి, డీసీపీ (అడ్మిన్) సరిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శుక్రవారం 4 ఏప్రిల్ 2025



బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న దృశ్యం

బస్‌షెల్టర్ ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : బాసింశెట్టి రంగారావు జ్ఞాపకార్థం కుమారుడు బాసింశెట్టి సీతారామాంజనేయు లు కోడలు బాసింశెట్టి కుమారి ఆధ్వర్యంలో కష్ణా కరకట్ట పై గురువిందపల్లి వంతెన వద్ద బస్సు షెల్టర్ నిర్మాణం జరిగింది. రూపాయలు 2 లక్షల 40 వేలు సొంత నిధులు వెచ్చించి ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. భాసంశెట్టి సీతారామాంజ నేయులు రిబ్బన్ కట్ చేసి బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. సర్పంచి భాసంశెట్టి ఉదయభాస్కర్, కార్యదర్శి జ్యోతి, బాసంశెట్టి సాంబశివరావు, ఉమ్మడిశెట్టి సాంబశివరావు, పులి రత్తయ్య, ఉప సర్పంచ్ పోతురాజు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన టెస్ట్ పుస్తకాలు, నోటు పుస్తకాలు గురువారం అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ నరసింహారావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయగా ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దుడ్డు కష్ణారావు, దిలీప్ కుమార్, సురేష్, శ్రీధర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పాస్టర్ మృతిపై నిరసన ర్యాలీ

ప్రజాశక్తి మొవ్వ : పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ముమ్మాటికి హత్యేనని పాస్టర్స్ ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ప్రవీణ్ అనుమాన మతిపై తక్షణమే సిబిఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం పెదపూడి నుంచి కూచిపూడి కూడలి మీదుగా మొవ్వ వరకు మొవ్వ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పులిపాక ప్రసాద్, బేతేలు ప్రార్థనా మందిరం పాస్టర్ బిషప్ అప్పికట్ల ఇమ్మానుయేలు, యేసే జవాబు సంఘ కాపరి పరిశుద్ధ రాజు, పాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ మస్తాన్ కు వినతి పత్రం అందించారు.

ఉపాధ్యాయులకు టిఎ, డిఎలు చెల్లించాలని వినతి



డిఇఒకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : పదవ తరగతి మూల్యాంకన ప్రక్రియలో విధులు నిర్వహించే స్పెషల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు టిఏ, డిఎలు చెల్లించాలని యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి పివిజే రామారావును కలిసి వినతిపత్రం అందజేశారు. 8 కిలోమీటర్ల పైబడి విధులకు హాజరయ్యే ఉపాధ్యాయు లకు టీఏ,డీఏ,లు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులకు జారి చేసిందని జిల్లాలో అనేకమంది ఉపాధ్యాయులు ఎనిమిది కిలోమీటర్ల పైబడిన వారు మూల్యాంకన ప్రక్రియకు హాజరవుతున్నారని కాబట్టి వీరందరికీ టిఏ డిఏలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం డి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, గౌరవాధ్యక్షులు జె లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి పి.వి.రమణ, అబ్దుల్ హబీబ్, జీవేంద్ర రావు లు ఉన్నారు.

చల్లపల్లిని సందర్శించిన స్వచ్ఛాంధ్ర బృందం



ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ బృందం గురువారం పరిశీలించింది. జిల్లా కలెక్టర్ స్వచ్ఛందా కార్పొరేషన్ చైర్మన్, ఎండి ఆదేశాల మేరకు గత పది సంవత్సరాలుగా జరుగుతున్న స్వచ్ఛ ఉద్యమం గూర్చి తెలుసుకొని స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిని రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు తెలియజేసే లక్ష్యంతో ఫైనాన్స్ మేనేజర్ పి విజయ శేఖర్ నేతత్వంలోని బందం చల్లపల్లిలో పర్యటించారు. 3432వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ కార్యకర్తల సేవలను పరిశీలించారు. వైద్య దంపతులు డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ డాక్టర్ పద్మావతిల నేతత్వంలో స్ఫూర్తివంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ ఉద్యమం గురించి తెలుసుకున్నారు. స్మశాన వాటిక అభివద్ధి, సంపద తయారీ కేంద్రం నిర్మాణం, మొక్కల పెంపకం, మరుగుదొడ్ల నిర్మాణాలు, మన కోసం మనం ట్రస్టు సేవలు తదితర వివరాలను డి ఆర్ కే తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ తడి పొడి చెత్త సేకరణ వర్మీ కంపోస్ట్ తయారీ తదితరు వివరాలను సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి,కార్యదర్శి పి. వి మాధ వేంద్రరావు తెలిపారు. అనంతరం తడి పొడి చెత్త సేకరణ పై ఇంటింటికి వెళ్లి వాకబ్ చేశారు. ఆయా కార్యక్రమాలలో స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డి. ఆర్. కె ప్రసాద్,డాక్టర్ పద్మావతి డిప్యూటీ సీఈఓ సి.వి ఆనందరావు, ఎంపీడీవో ఏవి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కొరత లేకుండా చర్యలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఇసుక కొరత రానీయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఆయన జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెమీ మెకనైజ్డ్ విధానంలో యంత్రాలతో ఇసుక తవ్వకాల కోసం పర్యావరణ అనుమతులు పొందామని తెలిపారు. పమిడిముక్కల మండలంలో పటమటలంక, పెనమలూరు మండలంలో చోడవరం, తోట్లవల్లూరు మండలంలో నార్త్ వల్లూరు, రొయ్యూరు వంటి 4 కొత్త రీచ్ లను ఎంపిక చేశామ న్నారు. వీటన్నిటికీ త్వరితగతిన టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఇసుక తవ్వకాలను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెమీ మేకనైజ్డ్ విధానం ద్వారా వినియోగదారులకు సమద్ధిగా నాణ్యమైన ఇసుక లభించడంతోపాటు ధరలు తగ్గుతాయన్నారు. రానున్న వర్షాకాలంలో నిర్మాణ అవసరాలకు ఇసుక కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అన్ని ఇసుక స్టాక్ యార్డులలో సమద్ధిగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, గనుల శాఖ ఏడి శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియాలజిస్ట్ కొండారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని బొడ్డపాడు గ్రామంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులువర్ల కుమార్ రాజా శంకుస్థాపన చేశారు. రూ. 52.30 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా నిర్మించిన సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం, ఎన్టీఆర్ రచ్చబండ నిర్మాణం, బందరు కాలువ కట్ట వద్ద గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద సిమెంటు స్తంభాలతో ఫెన్సింగ్ నిర్మాణం కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, హిందూ స్మశాన వాటిక గోడ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్ మూడే శివ శంకర్, కనగాల వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

అదనపు విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని ధర్నా



ప్రజాశక్తి-కంకిపాడు : పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ మహిళా సంఘం ఆధ్వర్యంలో కంకిపాడు రామాలయం సెంటర్ వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు ఇ.కనకదుర్గ మాట్లాడుతూ ఒకపక్క నిత్యావసరాల ధరలు పెరిగి ఇబ్బందులుపడుతుంటే దానికి తోడు అదనపు విద్యుత్ భారాలతో పేదలు అప్పులపాలవుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయక పోగా పేదప్రజలపై భారాలు వేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పద్మ, సూర్యావతి, మంజు, టి,దివ్య, స్రవంతి సుజాత, లావణ్య, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతుడు వనాజీ

ప్రజాశక్తి - గుడివాడ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో సిద్ధాంతం పెట్రోల్ బంక్ వద్ద గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. తాలూకా ఎస్ఐ ఎన్ చంటిబాబు కథనం ప్రకారం గుడ్లవల్లేరు మండలం కూరాడ గ్రామానికి చెందిన వలిశెట్టి కోటేశ్వరరావు కుమారుడు వనాజీ(50) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ తన ప్యాసింజర్ ఆటోలో సిద్ధాంతం పెట్రోల్ బంక్‌లో నుండి గుడివాడ వైపుగా వస్తుండగా పామర్రు మండలం జమీగొల్వేపల్లికి చెందిన చిగురుపాటి బాబూరావు ఆటో గుడ్లవల్లేరు నుండి గుడివాడ వస్తూ వెనుక నుండి బలంగా ఢీ కొట్టగా ఆటో పల్టీ కొట్టింది. ఈ క్రమంలో సదరు వ్యక్తి వనాజీ రోడ్డు మీద పడగా రక్తంతో గాయాలపాలవ్వగా వెంటనే గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు గుడివాడ తాలూకా ఎస్ఐ ఎన్ చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : పోలీసులు డ్రోన్ కెమెరాల సహాయంతో జూదరుల ఆటకట్టిస్తున్నారు. తాజాగా మోపిదేవి మండలం నాగాయతిప్ప గ్రామంలో అరటి తోటల మధ్య గుట్టుచప్పుడు కాకుండా జూదమాడుతున్న వ్యక్తులను మోపిదేవి ఎస్ఐ వైవి సత్యనారాయణ మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న ఐదుగుర వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి వద్ద నుంచి సెల్ ఫోన్లు 5420 రూపాయల నగదు జప్తు చేశారు. డ్రోన్ల సహాయంతో పేకాట రాయుళ్ల గుట్టురట్టు చేసి ఈ అరెస్టులు పర్వం కొనసాగించారు.

విశ్రాంత ఎంఇఒ మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి హరి రామబ్రహ్మం మృతికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సంతాపం తెలిపారు. రాంబ్రహ్మం గుండెపోటుతో ఆకస్మికంగా బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రమేష్ బాబు గురువారం ఉదయం రామబ్రహ్మం మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దివిసీమలో పలు మండలాల్లో మండల విద్యాశాఖ అధికారిగా రాంబ్రహ్మం చేసిన సేవలను రమేష్ బాబు గుర్తు చేసుకున్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లిలోని హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి విరాళాన్ని గురువారం అందజేశారు. గౌడ సంఘం తరపున సంఘ పెద్దలు - సంఘ అధ్యక్షుడు వేముల అర్జునరావు, వేముల శేషగిరిరావు, ఉప్పాల ఏడుకొండలు, జన్ను సాంబయ్య, మార్గాని వెంకటేశ్వరరావు, వేముల వెంకట శివ లక్ష రూపాయల విరాళాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి సారథి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ కు అందజేశారు.

ఆక్వా రంగంతో యువతకు ఉపాధి అవకాశాలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలో బయోమెడ్ ఆక్వా కేర్ సంస్థ నూతనంగా నిర్మించిన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ (యానిమల్ హెల్త్ కేర్ డివిజన్) యూనిట్ ను ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి బుధవారం రాత్రి ప్రారంభించారు. బయోమెడ్ ఆక్వా కేర్ నూతన మాన్యుఫాక్చరింగ్ యూనిట్ సంస్థ ప్రారంభోత్సవ వేడుకలో ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘు రామ కష్ణంరాజు , ప్రభుత్వ విప్, ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు డి. సుబ్బరాజు , కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వి. నరేంద్ర వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆక్వా రంగంతో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వారంగ రైతులు, డీలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. మండలంలో తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జగ్గయ్యపేట వ్యవసాయ సంచాలకులు సిహెచ్ భవాని తెలిపారు. మండలంలోని రైతులు తమకు పండినటువంటి ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ధాన్యం కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం 2320 సాధారణ రకం 2300 మద్దతు ధర కల్పిస్తుందని వివరించారు. తేమ శాతం 17 శాతం ఉండాలని తెలిపారు. గోనే సంచులు, హమాలి రేటు, ప్రమాణ ఖర్చులు కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రానున్న రెండు, మూడు రోజులు వర్ష సూచన ఉన్నందున రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని, కల్లాలలో కళాలను ఆరబోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పట్టాల కప్పి భద్రపరచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో



మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి ఏఈఓ శకాంత్, పి ఎస్ ఎస్ సిబ్బంది గ్రామ నాయకులు యానాల గోపీచంద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభించాలని విద్యాశాఖ ద్వారా ఆదేశాలు రావడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ శ్రీకాకుళం నందు గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన 6 రూల్ పుస్తకాలు, 6 వైట్ నోటు పుస్తకాలను శ్రీకాకుళం గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, తెలుగు రావు పాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముప్పనేని రవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులందరూ బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని అన్నారు. రాచూరి ప్రసాద్ బాబు విద్యార్థులందరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు మొదలు పెట్టడం జరిగిందని ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు.

గంగానమ్మ జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగానమ్మ తల్లి 50వ జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం లక్ష గారెలతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించడానికి వేల సంఖ్యలో మహిళలు తరలివచ్చి ప్రతి ఇంటి వద్ద స్వయంగా తయారు చేసిన గారెలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం దేవస్థానం వద్ద పది వేల మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ రావుతో పాటు కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శీను గురుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నేడు రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు బిసి, ఓసి, ఈబిసి, కమ్మ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు కొరకు ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ తెలిపారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు మొత్తం 1020 అప్లికేషన్స్ ఆన్లైన్ ద్వారా వచ్చినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొటికలపూడి గ్రామంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను గురువారం జనసేన పార్టీ మైలవరం ఇన్చార్జి మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల మోహన్ రావు(గాంధీ), ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్త పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. కష్ణా, విజయనగరం జిల్లాల జట్లు మొదటి మ్యాచ్ లో తలపడ్డాయి. నాలుగు రోజుల పాటు వాలీ బాల్ పోటీలు జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరుగనుంది.



50వ డివిజన్లో పర్యటన



డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు, అధికారులు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : 50వ డివిజన్ పరిధిలోని మంచినీటి సరఫరా, పారిశుధ్య సమస్యలపై నగరపాలక సంస్థ డిఇ కరుణాకర్. ఏఇ శ్రీనివాస్ కార్పొరేటర్ బోయి సత్యబాబుతో కలిసి గురువారం పర్యటించారు. మహంతిపురం, దాసాంజనేయ వీధి, ఖాదర్ వీధి, గులాం అబ్బాస్ వీధి, రాఘవరెడ్డి రోడ్డు, క్వారీ గొల్లపాలెం గట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మంచినీరు రంగు మారి మధ్యలో మురుగునీరు వస్తుందని స్థానిక ప్రజలు వాపోయారు. కాల్వలో హెచ్చుతగ్గులు నిర్మాణం వల్ల మురుగు నీరు పారుదల సక్రమంగా లేదని తెలిపారు. క్వారీ కొండ ప్రాంతాల్లో రాళ్ల జారుతున్నాయని రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దోమలు తీవ్రత పెరుగుతుందని నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాత పైపులైన్ల బదులుగా కొత్త పైపులైను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రవిశంకర్, సూర్యనారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై నగర ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. దీనిలో భాగంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నగరంలోని పాఠశాలలకు ప్లాస్టిక్ నిషేధంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలపడానికి ఇప్పటికే నగరంలోని పాఠశాలలన్నిటిలోనూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారన్నారు. దీనిలో ఉత్తమ పోటీదారులకు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి తుమ్మలపల్లి క్షత్రియ కళాక్షేత్రంలో ఫైనల్స్ నిర్వహిస్తున్నారని అన్నారు. పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు తెలియపరుస్తున్నారన్నారు. పర్యావరణ హితమైన వస్తువులు వాటిని ఎలా వాడొచ్చు, ఎందుకు వాడాలి అనే అంశాలపై చిన్నతనంలోనే వారికి తెలుస్తుందన్నారు.

బిసి రుణాల కోసం ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-చల్లపల్లి. బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించగా గురువారం చల్లపల్లి గ్రామానికి చెందిన దరఖాస్తుదారులకు ఎంపీడీవో ఏవి రమణ బ్యాంక్ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిపారు.చల్లపల్లి మండలంలో మొత్తం 517 మంది దరఖాస్తులు సమర్పించగా 380 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూల అనంతరం బ్యాంకు మేనేజర్ తో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు అందించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. **గుడివాడ:** గుడివాడ మండల పరిధిలో వివిధ కార్పొరేషన్ లోన్లు కొరకు మొత్తం 392 మంది లబ్దిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని గుడివాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బివై విష్ణు ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో నిర్వహించిన ఇంటర్వ్యూల్లో వివిధ బ్యాంకు మేనేజర్లు, ఈవోపిఆర్‌డి జి శ్రీనివాసరావు, అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఆహార ప్రణాళికతో ఆరోగ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అవసరమని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ మధు మిత కృష్ణన్ అన్నారు. ఆహార ప్రణాళిక అనే అంశంపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మధుమిత మాట్లాడుతూ ఇంట్లో తయారుచేసిన నెయ్యి, కూరగాయల సూప్‌లు, ఆకుకూరలు, బాదం వంటి ప్రోటీన్ యొక్క సహజ వనరును రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలన్నారు. ఇందుకోసం ఆమె ఏడు రోజుల ఆయుర్వేద ఆహార ప్రణాళికను సూచించారు. వ్యక్తిగత అవసరాలు, ప్రాధాన్యతల ఆధారంగా ఎల్లప్పుడూ భోజనాన్ని ఎంచుకోవాలన్నారు. సమతుల్య భోజనం కోసం తీపి, పులుపు, ఉప్పు, చేదు, ఘాటు, వగరు అనే ఆరు రుచులను చేర్చుకోవాలని చెప్పారు.

28 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

మద్యం సేవించి వాహనాలు నడిపిన 28 మందికి న్యాయస్థానం గురువారం జరిమానా విధించింది. నగరంలోని 2వ, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 28 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ అడిషనల్ జ్యుడిషల్ మెట్రో పాలిటన్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 28 మందిలో 9 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున, మిగిలిన 19 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు.వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఈ సందర్భంగా కోరారు.

డివిఆర్ ఏరియా ఆసుపత్రికి వీధిదీపాలు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో గత కొంతకాలంగా హాస్పిటల్ ప్రాంగణంలో వెలగని స్ట్రీట్ లైట్స్‌ని హాలో చైర్మన్ కార్యక్రమంలో భాగంగా కాల్ చేసిన వెంటనే 24 గంటల్లో సమస్యను చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పరిష్కరించారు. దేవినేని వెంకటరమణ ప్రభుత్వ హాస్పటల్ అభివద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, హాస్పటల్ సూపర్డెంట్ అభ్యర్థన మేరకు హాస్పిటల్ ఆవరణంలో స్ట్రీట్ లైట్స్ వెలగటం లేదని నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కష్ణ కుమారి దష్టికి తీసుకురాగా వెంటనే కార్యాలయ సిబ్బందికి తెలియజేసి హాస్పటల్ కి కావాల్సిన స్ట్రీట్ లైట్స్ను వెంటనే సమకూర్చడం జరిగింది. అనంతరం హాస్పిటల్ చైర్మన్, డాక్టర్స్, సిబ్బంది కలిసి హాస్పిటల్ ని పరిశీలించి హాస్పటల్ నందు ఉన్న రోగులను, గర్భిణీ స్త్రీలతో వారితో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణానికి మేలు

ప్రజాశక్తి-జి.కొండూరు

కేరళ బృందం క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలోని స్థానిక గోశాలలో ప్రకతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు చక్రాన్ని ప్రదర్శిస్తూ ప్రకృతి వ్యవసాయం వెనుక ఉన్న శాస్త్రీయ దక్పథాన్ని వివరించారు. అలాగే జీవ ఉత్పత్తుల రకాలను కాషాయాల తయారీ విధానాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. అనంతరం చెవుటూరు గ్రామంలోని ప్రకతి వ్యవసాయ మహిళా రైతు రమాదేవి మామిడి తోటను సందర్శించి ప్రకతి వ్యవసాయ ప్రయోజనాలు దిగుబడి ఆదాయ వేదాలు క్షేత్ర నిర్వహణ తదితర విషయాలను ఆమెను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సాధికారక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ రంగంపై పెద్ద ప్రభావం పడుతందని, మట్టిలో జీవనశక్తి తగ్గిపోవడం, నీటి కొరత, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అధికంగా కార్బన్ ఉద్గారాలు వంటి సమస్యలకు ప్రకతి వ్యవసాయమే పరిష్కారమని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా బాగస్వామ్య ప్రకతి వ్యవసాయం (ఎపిసిఎన్‌ఎఫ్) అద్వర్యంలో అమలు చేస్తున్న ప్రకతి వ్యవసాయ విధానాలను అర్థం చేసుకోవటానికి కేరళ వ్యవసాయ శాఖ మంత్రి పి ప్రసాద్ మరియు ఉన్నతాధికారుల బృందం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. కేరళ బృందం వెంట వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, కేరళ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. శ్రీరామ్ వెంకట రామన్, అదనపు వ్యవసాయ డైరెక్టర్ థామస్ సామ్యూల్, ఏపీసీఎన్‌ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.



కెయులో ఇంజినీరింగ్ విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం పూర్తి చేసుకుని బయటికి వెళ్తున్న విద్యార్థులకు మూడవ సంవత్సరం విద్యార్థులు ఫేర్వెల్ నిర్వహించారు. కేరింతల కొడుతూ ఉత్సాహంగా సందడి చేశారు. ఆటలు, పాటలు, సరదాలు, సెటైర్లతో కూడిన స్కిట్లు వంటి ఊపుతెచ్చే యంగ్ తరంగ్ కార్యక్రమాలతో కుర్రకారు ఆడిటోరి యాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కూన రాంజీ మాట్లాడారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వర రావు, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కాలేజీ డీన్ ఆచార్య వైకే సుందర కష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ్ కుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్న దానం పథకానికి భారీగా విరాళాలు అందతు న్నాయి. గురువారం బాపట్ల జిల్లా, కావూరు గ్రామ వాస్తవ్యులు తుమ్మల సాయి రాఘవ్ లక్ష రూపాయలు డిప్యూటీ కమిష నర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

బుడమేరు కరకట్టను పటిష్టం చేయాలి

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని బుడమేరు కాలువకు వరదల కారణంగా పడిన గండ్లతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజులుగా చేదుర్తిపాడు సమీపంలో బుడమేరు కాలువకు ఆధునీకరణ కట్ట మరమ్మతు పనులు చేపటా ్టరు. బుడమేరు కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి గండ్లను పూడ్చి కరకట్టను పటిష్టం చేయాలని సంబంధిత అధికారులను రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణరెడ్డి, చేదుర్తిపాడు, ఒద్దులమెరక రైతులు, గ్రామస్తులు కోరారు.

బందరు కోట పునరుద్ధరణ పనులు వేగవంతం: కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగరం వారసత్వ సంపద గల చారిత్రాత్మక నగరమని, బందరు కోటను పర్యాటక సర్క్యూట్‌లో చేర్చేందుకు పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కేంద్ర రాష్ట్ర పురావస్తు శాఖల అధికారులతో కలిసి నగరంలోని బందరు కోటను, డచ్ల స్మశాన వాటికను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ బందరు కోటను సందర్శించి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు శాఖ, విజయవాడ సహాయ సంచాలకులు స్వామి నాయక్ మాట్లాడుతూ బందరు కోట 17వ శతాబ్దంలోనిదని, డచ్ లు ఈ కోటను వ్యాపార కేంద్రంగానూ, సైనికుల శిక్షణకు, ఆయుధ గారం తో పాటు, ఆసుపత్రిగా కూడా ఉపయోగించారని కలెక్టర్ కు వివరించారు. అప్పట్లో మచిలీపట్నం నుండి ఎక్కువగా వస్త్రాలు, సుగంధ ద్రవ్యాల వ్యాపారం జరుగుతుం దేదన్నారు. 1864లో తుఫాను వచ్చి అంతా దెబ్బతిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బందరు కోటను ఒక మ్యూజియం లాగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా బందరు కోట చరిత్రను వివరించే సౌండ్ అండ్ లైట్ షో ను కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.



బందరు కోటను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

కోటలో ప్రతి చోట చరిత్రను వివరించే ఫలకాలను ఏర్పాటు చేయాలన్నారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్, బందరు కోట, శ్రీ పాండురంగ స్వామి దేవాలయం కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ నగరంలోని డిమార్ట్ వద్ద గల డచ్ స్మశాన వాటికను పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ ఉప పర్యవేక్షకులు ఎంఎస్ శివకుమార్, కన్సల్టెంట్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, రాష్ట్ర పురావస్తు శాఖ ఉపసంచాలకులు సురేష్, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో స్థిరపడేందుకు మార్గం సుగుమం చేసుకోవాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ సురేష్,రోజా దంపతులు సూచించారు. చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డ ఐవిఎం ఆధ్వర్యంలో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివే విద్యార్థిని,విద్యార్థులకు అవసరమైన పరీక్ష ప్యాడ్లు, విద్యా సామాగ్రిని గురువారం అందజేశారు.



ప్రతిభావంతులైన పేద విద్యార్థిని విద్యార్థులకు తామె ప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవిఎం ప్రతినిధులు పి రాజేష్, వేములపల్లి విజయ, స్వితిన్, సోఫి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధిహామీ పథకం కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ కృష్ణా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆద్వర్యంలో గురువారం డ్వామా పిడి శివ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు గత రెండు నెలలుగా వేతనాలు రాకపోవడం తో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. కాబట్టి, వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు కనీస వేతనం కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా రూ.450లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పని ప్రదేశంలో కూలీల కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి నీడ కోసం టెంట్లు, టేపులు, ఫస్టయిడ్ బాక్సులు, మంచినీటి సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు పూటలా మస్టర్ వేసే విధానాన్ని రద్దు చేసే పని ప్రదేశంలో ఎక్కడైతే పని చేస్తున్నారో అక్కడే ఫోటోలు తీసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, కష్ణా జిల్లా అధ్యక్షులు శీలం.నారాయణ రావు,రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీరా వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు పొలాబత్తిన మోహనాందేవు ,సి హెచ్.జయ రావు లు ఉన్నారు.

రేపటి నుంచి సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి - పామర్రు(గుడివాడ) : శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు పామర్రు మండలం ఉంగ్రపూడి-పోలవరం క్రాస్ రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం ముస్తాబైంది. ఈ మహెూత్సవాల సందర్భంగా ఆలయానికి గోపురానికి రంగులతో తీర్చిదిద్దారు. మహెూత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పివిఎన్‌వి ప్రసాదరావు గురువారం తెలిపారు. ఈనెల 5వ తేదీ శనివారం నుంచి 7వ తేదీ సోమవారం వరకు ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. శనివారం శ్రీ సీతారామాంజనేయ భక్త సమాజం ఉంగ్రపూడి వారిచే ఏకాహం(భజన కార్యక్రమం)తో ప్రారంభమవుతుందన్నారు. 6వ తేదీ ఆదివారం ఉదయం 9.45 నిముషాలకు సీతారాముల స్వామివారి కళ్యాణం, అదే రోజు రాత్రి 7గంటలకు పామర్రులోని శివజ్యోతి నృత్యాలయము వారిచే భరత నాట్య ప్రదర్శన ఉంటుందన్నారు. 7వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు శ్రీ వీరాంజనేయ మురళీ మహిళా కోలాట బృందం, 11 గంటలకు బాలభక్త ముద్దు మురళీకృష్ణ మహిళా కోలాట సమాజ బృందం, మధ్యాహ్నం 1 గంటకు శ్రీవెంకమ్మతల్లి మురళీకృష్ణ కోలాట బృందంచే కోలాట ప్రదర్శనలు జరుగుతాయన్నారు. 10 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మహెూత్సవానికి గౌరవ అతిథులుగా దేవాదాయ శాఖ కమీషనరు కె రామచంద్రమోహన్, ప్రాంతీయ సంయుక్త కమీషనర్ కె సుబ్బారావు, ఉప కమీషనర్ డిఎల్‌వి రమేష్‌బాబులు పాల్గొంటారని ఈవో ప్రసాదరావు తెలిపారు.



ముస్తాబైన శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం

డిఎ బకాయిలను తక్షణమే చెల్లించాలి

- ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -ఘంటసాల: ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీ అమ రావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ఘంటసాల మండల పరిధిలోని కొడాలి గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రధానంగా ఉద్యోగులందరికీ ఐదు సంవత్సరాలకొకసారి ధరలకనుగుణంగా ఇచ్చేటువంటి పీఆర్సీకి పే రివిజన్ కమిషన్ కూడా ఇంకా నియమించకపోవటం పట్ల ప్రతీ ఉద్యోగిలో బాధ ఉందన్నారు. పెరిగే ధరకు అనుగుణంగా ఇచ్చే డిఏ గత సంవత్సరం జనవరి నుంచి మూడు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, 2018 డిఏ ఏరియర్స్ ను ఇప్పటి వరకు ఉద్యోగులు పొందలేదని, ఇది ఎక్కువైతే ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్టే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా డిఏలు పెండింగ్ లేకుండా అందజేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు నోటీసులు

ప్రజాశక్తి మొవ్వ : మొవ్వ మండలంలోని కూచిపూడిలోని పసుమర్తి వారి ధర్మ చెరువు పోరంబోకు, ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్ లను ఆక్రమించుకొని వ్యాపారాలతో పాటు నివాసముంటున్న ఆక్రమణదారులసు తొలగించడం కోసం గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు గురువారం జారీ చేశారు. వీరికి గురువారం నుంచి వారం రోజులు టైం కేటాయించారు. ఈ నేపథ్యంలో కార్యదర్శి పుష్ప నాదం జూనియర్ అసిస్టెంట్ ఏ రాం ఫణీంద్ర తో కలిసి బార్లపూడి రోడ్డులోని కూచిపూడి రామాలయం దగ్గర నుంచి మొవ్వ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు గల ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ ఫైనాన్స్ మే నేజర్ విజయశేఖర్ గురువారం షెడ్లను పరిశీలించారు. అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ విజయ సారథి, పంచాయతీ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



ప్రజాశక్తి-గన్నవరం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, గన్నవరం వారిచే వీనస్ సెంటర్‌లో పాదచారుల దాహార్తి తీర్చుటకు మజ్జిగ పంపిణి కార్యక్రమం గురువారం నిర్వహించా రు. మజ్జిగను దాతలు మడుపల్లి విజయ్ కుమార్ జ్ఞాపకార్థం వారి కుమార్తె స్వాతి, అల్లుడు ఆలపాటి చంద్ర శేఖర్ (చెన్నై) వితరణ చేశారు. అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణ మూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, పాల్గొన్నారు.

రుణాలకు 582 మంది హాజరు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్, వివిధ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి లబ్ధిదారులకు ఇంటర్వ్యూలను గురువారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి విజయసారథి, వివిధ బ్యాంక్ మేనేజర్లు కలిసి అర్జీదారులతో ఇంటర్వ్యూలు స్క్రూటిని నిర్వహించారు .ఈ ఇంటర్వ్యూలకు మొత్తం 735 మంది అర్జీదారులకు గాను 582 మంది హాజరైటనట్లు తెలిపారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారమెప్పుడో..?

- గన్నవరంలో నిత్యం బారులు తీరుతున్న వాహనాలు
- డేంజర్ జోన్లలో తరచూ రోడ్డు ప్రమాదాలు


గన్నవరం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం (ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పలు గ్రామాల ప్రజలను నిత్యం ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తోంది. ఎయిర్పోర్ట్, కేసరపల్లి, కొత్తపేట, వెంకటేశ్వర థియేటర్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బస్టాండ్ సెంటర్, దావాజీగూడెం తదితర ఏరియాలు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నాయి. దీంతో ఏ చిన్నపాటి అవసరం వచ్చినా ఆయా గ్రామాల వారు జాతీయ రహదారి పైకి రావాల్సిందే. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల మీదుగా నిత్యం జాతీయరహదారిపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో పలు సంద ర్భాల్లో గంటల కొద్దీ వాహనాలు నిలిచిపోతు న్నాయి. జాతీయ రహదారిని ఆనుకుని పలు పాఠశాలలు, వ్యాపార సంస్థలు ఉన్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం రహదారిపై తీవ్ర రద్దీ ఏర్పడుతోంది. ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుక్కుని నిర్ణీత సమయానికి గమ్యస్థానం చేరుకోలేకపోతున్నామని ప్రయాణికులు, విద్యార్థులు పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో పాఠశాల విద్యార్థులు, వద్దులు రహదారి పైకి రావాలంటేనే భయపడుతున్నారు.

నిత్యం వాహనాలు బారులు

పలు గ్రామాల్లో ముఖ్యంగా పలు కూడళ్లలో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తుంది. గాంధీ బొమ్మ సెంటర్, వెంకటేశ్వరా థియేటర్ సెంటర్, కొత్తపేట సెంటర్ కూడళ్లలో నిత్యం వాహనాలు బారులు తీరుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. విజయవాడ నుంచి నుంచి వచ్చే భారీ వాహనాలు, ఇతర వాహనాలు జాతీయ రహదారి మీదుగా గన్నవరం మీదుగా హనుమాన్ జంక్షన్ చేరుకుంటాయి. అక్కడి నుంచి అవసరాన్ని గుడివాడ, నూజివీడు, ఏలూరు మీదుగా వెళతాయి. ఈ సమయంలో రహదారి సెంటర్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోతోంది.

ప్రత్యామ్నాయ రహదారిని పట్టించుకోరే?

ప్రత్యామ్నాయ బైపాస్ రహదారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలు గ్రామాల వారు ఆరో పిస్తున్నారు. డేంజరస్ ఏరియాలుగా పిలువబడే ఈ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు నిత్యకత్యమ య్యాయి. ఒక్క గన్నవరంలోనే ఇటీవల సుమారు 5 మందికి పైగా మత్యువాత పడ్డారు. పలువురు క్షతగాత్రులయ్యారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిత్యం ట్రాఫిక్ ఏ రేంజ్లో నిలుస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వెంకటేశ్వర థియేటర్ సెంటర్లో ట్రాఫిక్ విషయంలో మరో డేంజర్ జోన్ గా మారింది.బైపాస్ వెళ్లే ప్రత్యామ్నాయ రహదారిని పట్టిం చుకుంటే భవిష్యత్లో భారీ వాహనాలకు అతి సులువైన మార్గం అవుతుంది. ఈ రహదారిలో ఉన్న కొద్దిపాటి ఆక్రమణలు తొలగించి అభివద్ధి పరిస్తే జాతీయ రహదారిపైకి వాహనాలు ఎక్కా ల్సిన అవసరం ఉండదు. గన్నవరం ఎయిర్పోర్టు నుంచి వచ్చే ఎమ్మెల్యేలు, మంత్రుల కాన్వాయ్లు కూడా ఈ ప్రత్యామ్నాయ మార్గంలో ఎవరికీ ఇబ్బం ది లేకుండా వెళ్లవచ్చు. దీంతో చాలా వరకూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాం. రహదారి అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ప్రయాణికులు, పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సాగర్ నీటి విడుదలను పెంచాలి

ప్రజాశక్తి-గన్నవరం: నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను పూర్తి స్థాయిలో విడుదల చేసిన నేపథ్యంలో రెడ్డిగూడెం మండలం, మద్దులపర్వలోని 5.961 కి.మీ. రెగ్యులేటర్ దగ్గర విడుదలవుతున్న సాగర్ జలాలను గురువారం పరిశీలించినట్లు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, సాగునీటి వినియోగదాల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలయిఔష్ణ తెలిపారు. ఆ రెగ్యులేటర్నుండి నూజివీడు బ్రాంచి కాలువకు 500 క్యుసెక్కులు, మైలవరం బ్రాంచి కాలువకు 650 క్యుసెక్కులు నీటిని విడుదల చేయటం గమనించారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం లోని సాగు నీటి సంఘాల సమాఖ్య క్యాంప్ కార్యాలయం నుండి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బోర్డర్ కు ఈరోజు 1635 క్యుసెక్కులు విడుదల చేసిందని, అక్కడినుండి 117 కి.మీ. దగ్గర 1190 క్యుసెక్కులు డిశ్చార్జి రాగా దిగువకు విడుదల చేస్తున్నామని, ఇంకా మైలవరం బ్రాంచి కాలువ పరిధిలో చివరి ప్రాంతమైన మూలపాడు, ఇబ్రహీంపట్నం, చెవుటూరు మేజర్లకు ఇంకా సాగునీరు అందక తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని పైన వున్న తెలంగాణ ప్రభుత్వం మానవతా దకృథంతో సాగర్ నీటి విడుదల పరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు.



ముగ్గురు చిన్నారులు దత్తత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఏ బిడ్డా కూడా అనాథగా మిగిలిపోకూడదని, అట్టి పిల్లలను దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్న దంపతుల ప్రయత్నం ఎంతో మందికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.గురువారం ఆయన కలెక్టరేట్ లోని తన చాంబర్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావుతో కలిసి జిల్లాలోని వివిధ శిశు గహాల్లో ఉంటున్న ముగ్గురు చిన్నారులను కారా (సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) ద్వారా జిల్లా బాలల రక్షణ విభాగం (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు జంటలకు దత్తత ఇచ్చి పత్రాలను అందించారు. మచిలీపట్నం శిశు గహ నుంచి హిమాన్శు అనే ఏడు నెలల బాబుని చిత్తూరు జిల్లాకు చెందిన పిఎస్ ప్రసాద్ సుజాత దంపతులకు, బుద్ధవరం శిశు గహ నుంచి రెండున్నర సంవత్సరంల వయసున్న (పాప) చిన్నారిని హైదరాబాదుకు చెందిన వికాస్ పంక్వని మనీషా దంపతులకు, అదేవిధంగా నాలుగేళ్ల సుశాంత్ అనే బాలుడిని బెంగళూరుకు చెందిన కష్ణా నందిని దంపతులకు కారా ద్వారా దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముగ్గురు చిన్నారులతో సరదాగా సంభాషించారు. నీ పేరు ఏమిటి.. ఏం చదువుకుంటున్నావని, ఇప్పుడు నువ్వు ఎక్కడికి వెళుతున్నావు అని ఆయన బాలుడిని అడగ్గా, నా పేరు సుశాంత్ అని, అమ్మ నాన్న దగ్గరకు వెళుతున్నానని సమాధానం ఇచ్చాడు. చిన్నారులను బాగా చూసుకొని, మంచిగా చదివించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు ఆయన సూచించారు. బాలుడిని దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చిన దంపతులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం ఎన్ రాణి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మికుల సమస్యలపై

ఎన్ఎంయుఎ నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: ఆర్టీసి ఉద్యోగ, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయుఎ ఎన్‌టిఆర్ జిల్లాలోని తొమ్మిది యూనిట్స్‌లో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎంయుఎ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 1/2019 సర్క్యులర్ కచ్చితంగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ లను రూ.300 చేయాలని, హయ్యర్ పెన్షన్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లీవ్ ఎన్కాష్ మెంట్ ను వెంటనే మంజూరు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వాలు లేదా సంస్థ కొనాలని సంస్థ ఎండికి ఇచ్చిన మెమోరాండం లోపెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసన సందర్భంగా కార్మికులు నినాదాలు చేశారు. మొదటి డ్యూటీ నుంచి 'రెడ్ బ్యాడ్జెస్' ధరించి విధులకు హాజరై పెద్ద ఎత్తున ఎన్టీఆర్ జిల్లా లోని తొమ్మిది యూనిట్స్ లలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమములో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఎ వి శ్రీనివాసరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావి సుబ్బారావు, జోనల్ నాయకులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలంలోని పెట్రోల్ బంకుల్లో రెవిన్యూ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. తహసిల్దార్ డి.వనజాక్షి,డిటి శ్రీలత, ఆర్ఐ ఘంటసాల కష్ణ మోహన్, పిడిఎస్ డీటీ శ్రీనివాస్ లు వేరువేరు బందాలుగా పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. బంకులో డిప్ టెస్ట్ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. పెట్రోలు క్వాలిటీ, పరిమాణంలు చూశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు తగు సూచనలు, సలహాలు అందించారు. బంకుల్లో భద్రతా చర్యలు పాటించాలని తహశీల్దార్ వనజాక్షి ఆదేశించారు.



అన్నదానం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణంలోని బి కాలనీ నూతనంగా నిర్మాణం అవుతున్న షిరిడి సాయిబాబా గుడి వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షిరిడి సాయిబాబాకు అత్యంత ఇష్టమైన ప్రతి గురువారం నాడు అన్నదాన కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గుడిని పరిశీలించారు. ప్రతి గురువారం భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఏప్రిల్ 13 న నూతన గుడిలో సాయిబాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పూర్తి చేసేందుకు గుడి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వక్ఫ్ ఆస్తుల చట్టసవరణను వ్యతిరేకించండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ: దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం- మతోన్మాదాన్ని ప్రాలద్రోలుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణకై కదిలి రండి...వక్స్ బోర్డ్ ఆస్తుల చట్టసవరణను వ్యతిరేకించండి..మైనార్టీలపై దాడులను ఖండించాలని కోరుతూ లెనిన్ సెంటర్లో లెనిన్ విగ్రహం వద్ద సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న బిజెపి బ్రిటిష్ ప్రభుత్వానికి లాలూచీ పడిందని గుర్తు చేశారు. బిజెపి దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర ఉద్యమంలో ఎటువంటి పాత్ర లేదన్నారు. మోడీ గాంధీని చంపిన గాడ్సేను మొక్కడం, పార్లమెంట్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బిఆర్ అంబేద్కర్ ను అవమానపరచడం, దేశానికే దురదష్టం అన్నారు. కేంద్ర మైనార్టీ శాఖామంత్రి కిరణ్ రిజిజు నిసిగ్గుగా పార్లమెంటులో వక్ఫ్ ఆస్తులు హిందువులు కాజేస్తున్నట్లు మాట్లాడటం దుర్మార్గం అన్నారు. నరేంద్ర మోడీ హిందూ, ముస్లిం మధ్య రెచ్చగొట్టే లా మాట్లాడటం, సిక్కుల భూములను ముస్లింలు దోచేస్తున్నారని, రెచ్చగొట్టడం, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొత్త చట్టం చేస్తామంటూ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఇది దేశానికి ప్రమాదం అన్నారు. 2014 నుండి అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ రైతుల కష్టాలు, నిరుద్యోగ సమస్య, అప్పులు ఏ ఒక్క సమస్య అయినా పరిష్కారం చేశారా..? అని ప్రశ్నించారు. రాజ్యాంగం పైన దాడులు వక్ఫ్ ఆస్తులు పేరుతో, ఇది ప్రమాదం అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎదుర్కోకుండా, రాష్ట్రంలో మహిళలను పిల్లలు కనుమంటూ చెప్పటం సిగ్గుచేటు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన హిందూ ముస్లిం మధ్య ఐక్యత దెబ్బతీసేందుకు కుటీల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని త్రిప్పి కొట్టాలన్నారు. ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ. అభ్యుదయ గేయాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శిలు లంకా దుర్గారావు, నక్క వీరభద్రరావు , మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతీ, కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, మురళి, సాంబశివరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పెడన రోడ్డులోని హర్ష కాలేజి వద్ద నుండి మంగినపూడి పోర్టు వరకు రోడ్డు, రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని ఒక సంవత్సరం లో పూర్తి చేస్తామని మెగా ఇంజినీరింగ్ సంస్థ మేనేజర్ వై ప్రతాప్ కుమార్ తెలిపారు. గురువారం మచిలీపట్నం మండలంలోని మంగినపూడి రోడ్డులోని శ్రీనివాసనగర్ వద్ద రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన భూములలో చదును చేసే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ష కాలేజి వద్ద నుండి బీచ్ రోడ్డు వరకు 4 కిలోమీటర్లు, బీచ్ రోడ్డు నుండి రెండున్నర కిలోమీటర్లు పనులను ప్రారంభించామన్నారు.రోడ్డు వెడల్పు 175 మీటర్లు వుంటుందని ఈ పనులను వక సంవత్సరం లో పూర్తి చేస్తామని తెలిపారు.



కృష్ణమ్మ విగ్రహానికి మరమ్మతులు

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్రంలోనే సుప్రసిద్ధ పర్యాటక క్షేత్రంగా విరాజిల్లుతున్న కోడూరు మండలం పాలకాయ తిప్ప సమీపంలోని సాగర సంగమ క్షేత్రం వద్ద ఉన్న కృష్ణమ్మ విగ్రహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు మరమ్మతులు చేయించారు. ఇటీవల ఈ విగ్రహం పడిపోయి కూరుకుపోయి కనిపించకుండా పోయిందని పలు సామాజిక మాధ్యమాలలో కథనాలు రాగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో అధికారులు, విగ్రహం వెలికితీశారు. పూతబోయిన సీతారత్న సాయి బాబు స్పందించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణవేణమ్మ విగ్రహాన్ని పునః ప్రతిష్టించి మెరుగులు దిద్ది పూర్వ వైభవాన్ని సంతరించేలా రూ.40వేలు వెచ్చించి తన వంతు కృషి చేశారు. విరిగిన పూర్ణకుంభ సహిత చేతిని, కాలి వేళ్ళను పునరుద్ధరణ చేయించారు. తద్వారా కష్ణవేణమ్మను యధాస్థానంలో నిలిపారు.

పథకాల లబ్ధిని ప్రజలకు చేరవేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు అర్హులను గుర్తించి వాటి లబ్ధిని ప్రజలకు చేరవేసేందుకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, విద్య, అటవీ తదితర శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమ అభివద్ధికి ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద పప్పు, బియ్యం మినీ యంత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు జిల్లాకు ఎక్కువ మొత్తంలో యూనిట్లు మంజూరు చేసే విధంగా వ్యవసాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గుడివాడలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అందులో భూసార పరీక్షల పరికరాలను ఏర్పాటుచేసి రైతులకు సేవలు అందించాలన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మొబైల్ భూసార పరీక్షలకు అవసరమైన వాహనాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు.ఈ సమావేశంలో మత్స్య శాఖ జిల్లా అధికారి నాగరాజా, వ్యవసాయ శాఖ జీడి మనోహర్రావు, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు పాల్గొన్నారు.

వైసిపి అండతోనే కాలేఖాన్‌పేట బాధితులకు లబ్ధి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రభుత్వం ఆక్రమణల తొలగింపులో భాగంగా కాలేఖాన్ పేట ఏరియాలో నష్టపోయిన పేదలకు వైసీపీ అండతోనే లబ్ధి చేకూరిందని మచిలీపట్నం వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ అచ్చెభ మచిలీపట్నం మేయర్ భర్త మాజీ కౌన్సిలర్ చిటికెన నాగేశ్వరరావు తదితర కార్పొరేటర్లు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఆక్రమణల తొలగింపులో తెలుగుదేశం సానుభూతిపరులకు ఒక న్యాయం మిగతా ప్రజలకు మరో న్యాయం పాటిస్తున్నారని, ఇది తగదన్నారు. కాలవ గట్టు వెంబడి నివసిస్తున్న కుటుంబాలకు ఈనెల 10వ తేదీ వరకు స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆక్రమణల తొలగింపులో అత్యుత్సాహం ప్రదర్శించడంలో బందరు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు అన్ని శాఖల్లోనూ చొరబడి పోలీసులు అండతో పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎటువంటి మానవత్వం లేకుండా ఇల్లు కూల్చివేతకు పాల్పడడాన్ని పేర్ని కష్ణమూర్తి నాయకత్వంలో అడ్డుకోబట్టే



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

వారికి జి ప్లస్ త్రీ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. బందరు అభివృద్ధి రోడ్ల వెడల్పు కార్యక్రమాలకు తాము స్వాగతిస్తామని కాకపోతే మంచినీళ్ల కాలవ మీద బడ్డీ అట్లాగే అట్టిపెట్టి మిగతా బడ్డీలు తొలగిస్తామంటే ఊరుకోమన్నారు. కమిషనర్ విధి నిర్వహణలో కార్పొరేటర్లను నిర్లక్ష్యం చేస్తూ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పర్వం సతీష్, నగరపాలక సంస్థ మాజీ ఫ్లోర్ లీడర్ సీలం మారుతీ రావు, ఇలియాస్ బాబ్జి, ఒకటో డివిజన్ కార్పొరేటర్ జోగి చిరంజీవి, పి శేఖర్ తదితరులు మాట్లాడారు.

రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం వీరవల్లి రైల్వేస్టేషన్ వద్ద ట్రాక్‌పై నిర్మించే ఆర్వోబీ బ్రిడ్జి నిర్మాణం సంబంధించి గుడివాడ ఆర్డీవో బాల సుబ్రహ్మణ్యం నేతత్వంలో రెవిన్యూ, రైల్వే, అర్అండ్‌బి అధికారులు , గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. రోడ్డు నెంబర్ 166 నుంచి రైల్వే స్టేషన్ దాటి వై జంక్షన్ వరకు (మల్లవల్లి , కొమ్మూరు వైపు వెళ్లే రహదారులు) చూశారు. గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు సూచించిన రెండు రూట్లో ఒక రూట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మాజీ సర్పంచ్ పిల్లా రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్, ఎంపిటీసి అమతపల్లి సూర్యనారాయణ, తెలుగు యువత నాయకులు మండాది రవీంద్ర లు బ్రిడ్జి నిర్మాణం పై అధికారులతో చర్చించారు. గ్రామస్తులు ఏటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు పడుకుండా సౌకర్యవంతంగా బ్రిడ్జి వినియోగించుకునే విధంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బాపుల పాడు తహిసిల్దార్ బి. మురళీకష్ణ, ఆర్ అండ్ బి ఏఈ అరవింద్, డీఈ బలరాం పాల్గొన్నారు.

ఆటిజంపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విషయంలో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా కార్యక్రమాల అధికారి హిమబిందు అధ్యక్షతన తల్లిదండ్రులకు పలు ప్రత్యేక సూచనలు వైద్య సేవలు వినియోగంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. బుధవారం సర్వజనాసుపత్రిలో గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రంలో ఈ సదస్సు నిర్వహించగా ఆటిజం బారిన పడిన చిన్నారులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మానసిక వైద్య నిపుణులు డా. శ్రీలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు మాటలు సరిగ్గా రాకపోవడం, పేరుతో పిలిచినా స్పందించకపోవడం, ఇతర పిల్లలతో కలవకుండా ఒంటరిగా ఉండడానికి ఇష్టపడటం, వయసుకు తగ్గ మానసిక ఎదుగుదల లేకపోవడం ఆటిజం లక్షణాలని తెలిపారు. చిన్నపిల్లల



వైద్య నిపుణులు డా. హారిక, డా. భార్గవి మాట్లాడుతూ ఆటిజం లక్షణాలు కలిగిన పిల్లలకు చికిత్సతో పాటు, థెరపీలు కూడా అవసరం కాబట్టి ఆర్బీఎస్కే లో అందించే థెరపీ సేవలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. సర్వ జనాసుపత్రి సూపరిండెట్ డా.ఆశాలత మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత అవసరం అని,ఆ సమయంలో వచ్చే కొన్ని రకాల మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ సూపరిండెంట్ డా. శ్రీనివాస్, డా.శ్వేత, నర్సింగ్ కాలేజ్ లెక్చరర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - గుడివాడ : చనిపోయిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రజలకు బాటసారులకు ఉపయోగపడే మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ గోకవరపు సునీల్ అన్నారు. గురువారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వరస్వామి దేవస్థానం ఎదురుగా శ్రీగాయత్రి కేటరింగ్ వద్ద చక్కా వెంకటేశ్వరరావు, స్వరాజ్యంల జ్ఞాపకార్థం వారి కుమారుడు చక్కా పాపారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ గోకవరపు సునీల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరపల్లి కోటి, వైశ్య ప్రముఖులు కొత్త వీరయ్య, తిరివీధులు వెంకటసుబ్బారావు, బెజవాడ బజేశ్వరరావు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణి చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ గోకవరపు

మరోసారి అవనిగడ్డ మండల పరిషత్ సమావేశం వాయిదా

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రెండోసారి కూడా వాయిదా పడింది. ఇటీవల నిర్వహించాలనుకున్న సమావేశం పాలకవర్గ సభ్యులు బిసి వర్గాలకు సంబంధించిన కార్పొరేషన్ లోన్ల విషయంలో విభేదించి అలిగి వెళ్లిపోయారు. దీనితో గురువారం మరోసారి సమావేశానికి ఎంపీడీవో ఎం మరియాదేవి ఏర్పాటు చేయగా ఈసారి ఒకరిద్దరు తప్ప ఎంపిటిసి సభ్యులు ఎవరు హాజరు కాలేదు. అయితే వివిధ శాఖల అధికారులు కొద్ది మంది మాత్రమే వచ్చి సమావేశ మందిరంలో వేసి చూసి సమావేశం జరగదని నిర్ధారించుకొని వెళ్లిపోయారు. కాగా తిరిగి శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో మర్యాద దేవి తెలిపారు. అయితే ఈసారైనా సమావేశం జరుగుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. అదే జరిగితే మండల పరిషత్ పాలకవర్గం పరిస్థితి ఇబ్బందులు ఎదుర్కోవచ్చునని తెలుస్తోంది.

కాల్వల మరమ్మతుల్లో నిధులు దుర్వినియోగం : వైసిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో పంట కాలువల మరమ్మత్తుల ముసుగులో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వైసీపీ యువనేత బడే గౌతం విమర్శించారు. గురువారం కాలువల పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. మాది రైతు ప్రభుత్వం అని రైతుల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉన్నామని చెప్పుకుంటున్న కూటమి నేతల మాటలు ఉతకట్టుకథలేనని, వాస్తవంగా జరుగుతున్న పనులు చూస్తుంటే అర్ధమవుతుందన్నారు. ఒకపక్క పంటకు గిట్టుబాటు ధర లేక పండించిన వరి అపరాలు పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అమ్ముకోలేని స్థితిలో రైతులు నానా అవస్థలు పడుతుంటే నియోజకవర్గంలో మాత్రం పంట కాలువల ముసుగులో ప్రజాధనం నిలువ దోపిడికి గురవుతున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘాల అధ్యక్షులు వర్రే బసవరావ్, వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొన్నారు.



రామకృష్ణకు పరామర్శ

ప్రజాశక్తి ఘంటసాల : జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకిష్ణ తండ్రి రామారావు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనక దుర్గ గురువారం రామకృష్ణని వారి స్వగహం వద్ద పరామర్శించి ఆయన తండ్రికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండకుదురు ఎంపీటీసీ సభ్యులు సిద్దినేని కుమార్ రాజా, ఘంటసాల మండలం ప్రధాన కార్యదర్శి యార్ల శ్రీకాంత్, పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కృష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని అన్నారు. గురువారం కష్ణాజిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని, టిడిపి నాయకుడు వెనిగండ్ల రామకష్ణ (నాని), గుడివాడ మైనార్టీ పెద్దలతో కలిసి ఓల్డ్ బైపాస్ రోడ్డులోని అంజుమన్ భవన్లో జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రబ్బాని మాట్లాడుతూ అంజుమన్ భవన నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ డి.ఈ సతీష్‌చంద్ర, ఏ.ఈలు రాజేష్, శివాజీ, టిడిపి నాయకులు షేక్ సర్కార్, షేక్ జానీషరీఫ్ పాల్గొన్నారు.

నేడు రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎస్సీబీసీ మైనార్టీ కార్పొరేషన్ లోన్ లకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో స్వర్ణలత తెలిపారు. గన్నవరం, వెంకట నరసింహాపురం సూరంపల్లి గ్రామాలకు చెందిన 640 మంది దరఖాస్తులు పెట్టారని, వారంతా ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. బ్యాంకు అధికారులు, మండల పరిషత్ అధికారులు ఇందులో పాల్గొంటారని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటర్వ్యూలు కొనసాగుతాయనీ వివరించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :** మోపిదేవి మండలంలో బీసీ కార్పొరేషన్ లోన్లకు సంభందించి లబ్దిదారుల ఎంపికకు శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు మోపిదేవి మండల అభివద్ధి అధికారి జంగం స్వర్ణ భారతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే క్రెడిట్ క్యాంపుకు లబ్ధిదారులు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-తిరువూరు: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదలకు ఆరోగ్య సేవలు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల సేవలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. ఆశా వర్కర్ల తిరువూరు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వి.వజ్రమ్మ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు కోవిడ్ సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా పనిచేసి ప్రపంచ ఆరోగ్య సంస్థ చేత ప్రశంసలు అందుకున్న ఆశ వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచకపోగా ఎన్‌హెచ్‌ఎం నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. వెంటనే ఎన్‌హెచ్ ఎంకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలు లేకపోవడంతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను చుట్టచుట్టి కార్పొరేట్లకు కొమ్ముకాస్తు వారికి అనుకూలంగా చట్టాలను తీసుకురావాలని,కేంద్రం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. ఈ నేపథ్యంలో మే 20వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, నిర్మల, భీమాల లక్ష్మి, పి.శ్రావణి, అరుణ, లక్ష్మి, చంద్రక ళ, సులోచన, ప్రమీలా, తిరుపతమ్మ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

కరపత్రాలు పంపిణీ



ప్రజాశక్తి-కంచికచర్ల: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికై యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఏపీసీపీడీసీయల్ సియండి ఆఫీస్ వద్ద ధర్నా జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎం సోమేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం కంచికచర్ల, పరిటాల సబ్ స్టేషన్లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కలిసి ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హరిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోశుక్రవారం ఉదయం పది గంటల నుంచి ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం జెకెసి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, నైపుణ్య అభివద్ధి సంస్థ అధికారి ఎస్ శ్రీనివాసరావు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో, బీటెక్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైలవరం మండలం తదితర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ మెగా జాబ్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. https://tinyurl.com/job-mela-mylavaamలో అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

వెంకటేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా నరమనేని వెంకటేష్‌ను నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం వైసిపి కార్యాలయంలో వెంకటేష్‌ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కన్నమాల శామ్యూల్, మాజీ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ నంబూరి రవి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి, మన్నే అప్పారావు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకురాలు శ్రీలక్ష్మి మానస ధరణికోటకి పిహెచ్డి ప్రధానమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జయోతి విద్యాపీఠ ఉమెన్స్ యూనివర్సిటీలో ఇంగ్లీష్ విభాగంలో స్టడీ ఆఫ్ ఇండియన్ ఇంగ్లీష్ రైటింగ్ ఇన్ కాంటాక్స్ టు జాషువ డానియల్ విత్ రిఫరెన్స్ టు సొసైటీ అప్లిఫ్మెంట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ పీహెచ్డీని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధన డాక్టర్ సుమన్ దేవి, జయోతి విద్యాపీఠ ఉమెన్స్ యూనివర్సిటీ, జైపూర్, రాజస్థాన్ పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ పరిశోధనలో వ్యక్తులుగా కుటుంబములుగా సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దుటకు కావలసిన అంశాల గురించి అధ్యయనం చేసినట్లు తెలిపారు.



చైర్ పర్సన్ పదవికి కస్తూరిభాయ్ రాజీనామా


రాజీనామా పత్రం ఇస్తున్న చైర్‌పర్సన్ కస్తూరిభాయ్

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ పదవికి కస్తూరిభాయ్ రాజీనామా చేశారు. గురువారం ఆమె అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం అనంతరం కమిషనర్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ లోవరాజుకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. 2021 మార్చిలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో తిరువూరు నగర పంచాయతీని 17 మంది కౌన్సిలర్లతో వైసిపి విజయం సాధించింది. అప్పటి ఎమ్మెల్యే రక్షణనిధి చైర్మన్‌గా మోదుగ ప్రసాదును ఖరారు చేస్తున్న క్రమంలో కస్తూరిభాయ్ అధిష్టానం వద్దకు వెళ్లారు. చైర్ పర్సన్‌గా కస్తూరి భాయ్ ని ఖరారు చేస్తూ అధిష్టానం పంపింది. అయితే చైర్ పర్సన్‌గా మొదటి రెండు సంవత్సరాలు ఆమె ఉంటారని, అనంతరం మూడు సంవత్సరాలు ప్రసాదు చైర్మన్ గా కొనసాగే విధంగా అధిష్టానం వద్ద ఒప్పందం చేసుకున్నట్లు రక్షణనిధి అప్పట్లో మీడియాకు తెలిపారు. ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాలు పూర్తయినా ఆమె పదవికి రాజీనామా చేయకపోవడంతో రక్షణనిధి కౌన్సిలర్ల అందర్నీ సమావేశపరిచి ఒప్పందం అమలు చేయాలని వారి చేత సంతకాలు చేయించి అధిష్టానం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఏం జరిగిందో ఏమో తెలియదుగానీ కస్తూరిబాయి రాజీనామా చేయకుండా ఇప్పటివరకు కొనసాగుతూ వచ్చారు. దీంతో అప్పటినుంచి కొంత మంది కౌన్సిలర్లు అసమ్మతి వర్గంగా ఏర్పడి మోదుగ ప్రసాదును చైర్మన్ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అవిశ్వాసం తీర్మానం పెట్టేందుకు సమావేశం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం కూడా సమర్పించారు. జగన్మోహన్ రెడ్డి చెప్తే రాజీనామా చేస్తానని కస్తూరిబాయ్ చెపుతుండటంతో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ స్వామిదాస్ కొద్దిరోజుల క్రితం పార్టీకి చెందిన 17 మంది కౌన్సిలర్లను జగన్ దగ్గరకు తీసుకెళ్లారు. రాజీనామా చేసి ప్రసాద్‌కు అవకాశం ఇవ్వాలని జగన్ చెప్పడంతో ఆమె చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశారు.

భద్రాచలంకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-తిరువూరు

శ్రీరామ నవమి సందర్భంగా తిరువూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 6వ తేదీన భద్రాచలంలో సీతారాముల కళ్యాణము జరగనున్న నేపథ్యంలో తరలివెళ్లే యాత్రికులకు ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం నుండి పది ప్రత్యేక బస్సులు సాధారణ చార్జీలతోనే నడపనున్నట్లు చెప్పా రు. ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు చొప్పున తిరువూరు బస్టాండ్ నుండి భద్రాచలంకు బస్సు లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇవే కాకుండా విజయవాడ నుండి తిరువూరు మీదుగా భద్రాచలంనకు ప్రత్యేక బస్సులు ఉన్నాయన్నారు. కళ్యాణం అనంతరం తిరుగు ప్రయాణంలో భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి బస్సులు బయలుదేరి తిరువూరు మీదుగా విజయవాడ వరకు వెళ్తాయన్నారు. ఇతర సమాచారం కోసం 7382487969 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కొలికపూడి మాకొద్దు..!

కార్యకర్తల సమావేశంలో పలువురు నేతలు

ప్రజాశక్తి-తిరువూరు: కులాలు వారీగా విభజిస్తూ, కార్యకర్తలను, నాయకులను అవమాన పరచడమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల పనులను చేయ నుకుండా అధికారులను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాకొద్దని, నియోజక వర్గ ఇన్ ఛార్జ్ ను నియమించాలని టిడిపి సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. గురువారం తిరువూరులోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ చైర్మన్ శావల దేవదత్తు సమక్షంలో నియోజకవర్గంలోని ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. సీనియర్ నాయకులైన తాళ్లూరి రామారావు చెరుకూరి రాజేశ్వరరావు, నెక్కడపు వెంకటేశ్వర రావు, గద్దె వెంకటేశ్వరరావు, రేగల్ల వీరారెడ్డి, వేదురు వెంకట నర్సిరెడ్డి, ఎస్. జయసింహా అలవాల రమేష్ రెడ్డి, సుంకర కష్ణ మోహన్ రావు తదితరలతో పాటు జూనియర్ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని 20 సంవత్సరాల తర్వాత తిరువూరులో పసుపు జెండా ఎగరితే దాన్ని ఎమ్మెల్యే తన అనుచిత వైఖరితో భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థి విజయానికి కారకులైన నాయకులను, కార్య కర్తలను ఎమ్మెల్యే శ్రీనివా సరావు పక్కన పెట్టి వైసిపి నాయకులకు ప్రాధా న్యత ఇస్తున్నారని ఆరోపించారు. పార్టీ విజ యానికి అహర్నిశలు కష్టపడిన పార్టీ కేడర్ ను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో వైసిపి దుర్మార్గాలకు ఎదురొడ్డి నిలబడిన పార్టీ నాయ కులు నేడు ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి గురై దిక్కుతో షని పరిస్థితుల్లో కొట్టుమిట్టా డుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యేలకు భిన్నంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు వివాదాలకు కేంద్ర బిందువుగా మారి ప్రజా సమస్యలను పట్టించుకోవట్లేదని విమర్శించారు. తెదేపా విజయానికి కషి చేసిన పార్టీ నాయకు లను పక్కనపెట్టి ఎమ్మెల్యే నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే తీరుతో తిరువూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు తీవ్ర అసహ నానికి గురవుతున్నారని దేవదత్తు ఆవేద న వ్యక్తం చేశారు. పార్టీ విజయానికి విస్తత స్థాయి లో పనిచేస్తున్న ముఖ్య నాయ కులను పక్కన పెడితే పుట్టగతులు ఉండవని హెచ్చరిం చారు. అధికారులతో పనిచేయించుకుదామని, ఎంపీ చిన్ని, జిల్లా అధ్యక్షులు నెట్టం రఘురాం అండ దండలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పని చేద్దామని దేవదత్తు తెలిపారు.


కొలికపూడి శ్రీనివాసరావు